నేటి దినపత్రిక
సూర్య
కర్నూలు | నంద్యాల
మంగళవారం | 13 ఫిబ్రవరి 2024 | పేజీలు 8

# రోడ్డు ప్రమాదంలో చిరుత మృతి

◆ స్పీడ్ బ్రేకర్లపై స్పందించని ఎపి రోడ్డు కార్పొరేషన్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరు–దోర్నాల రోడ్డులో జరిగిన ప్రమాదంతో చిరుతపులి మృతి చెందినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. అటవీ శాఖ అధికారుల వివరాల మేరకు మండల పరిధిలోని బైర్లూటి గూడేనికి సమీపంలో ఆత్మకూరు – దోర్నాల మధ్య రోడ్డు ప్రమాదం చోటు చేసుకుందని అన్నారు. ఆదివారం రాత్రి వేళ స్పీడుగా వెళ్లున్న వాహనం చిరుత పులిని ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. చిరుతపులి వయస్సు 1 సంవత్సరం ఉండవచ్చని ఆడ చిరుత అని తెలిపారు. ఇలా ప్రమాదాలు జరగడంలో వన్యప్రాణులు మృత్యువాత పడుతున్నాయని రోడ్డుపై స్పీడ్ బ్రేకలు వేయాలని పలుమార్లు ఎపి రోడ్డు అభివృద్ధి కార్పోరేషన్ కర్నూలు వారికి అటవీ శాఖ తరుపున విన్నవించుకోవడం


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చిరుతపులి

మిగతా 2లో

### ఇళ్ల నిర్మాణాలు

# వేగవంతం చేయాలి

● కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** హౌసింగ్‌కు సంబంధించి మెగా కంప్లీషన్ డ్రైవ్ కింద నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, స్టేజ్ కన్వర్షన్‌లో జీరో ఉంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ జి.సృజన హౌసింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి హౌసింగ్, ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్, కులగణన సర్వే, ఉపాధి హామీ, పోలింగ్‌స్టేషన్లలో మౌలిక సదుపాయాలు, ఫార్మ్ పరిష్కారం తదితరవవాలపై జిల్లా అధికారులు, మండల స్పెషలాఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎండీపీవోలు, తహసీల్దార్లు తదితరులతో జిల్లా కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్దికెర, సి.బెళగల్, కోడుమూరు మండలాలు స్టేజ్ కన్వర్షన్‌లలో జీరో పురోగతి నమోదు చేశారని అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని, జీరో పురోగతి ఉంటే సంబంధితాధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి 100రోజుల పనిదినాలను కుటుంబాలకు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నిలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో సదుపాయాలు పూర్తయనట్లు ఆన్‌లైన్‌లో నివేదిక


మాట్లాడుతున్న జి.సృజన

మిగతా 2లో

### నగరాభివృద్ధి కోసం

# రూ.720 కోట్లు

◆ మేయర్ బివై.రామయ్య

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వ హయాంలో శిలాఫలాకాలు నిర్మాణాలే జరిగాయని, వైకాపా ప్రభుత్వం వచ్చిన మూడేళ్లలోనే రూ.720కోట్లతో నగరాన్ని అభివృద్ధి చేశామని నగర మేయర్ బి.వై.రామయ్య పేర్కొన్నారు. సోమవారం నగరంలోని 46వవార్డులోని రూ.2.60కోట్ల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు నగరూరు శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. మేయర్ మాట్లాడుతూ పాలకవర్గం వచ్చిన మూడేళ్లలో రూ.720కోట్లతో 1,736 రకాల అభివృద్ధి పనులు చేపట్టామని, అందులో ఎన్నో కీలకమైనవి ఉన్నాయన్నారు. మౌలిక సదుపాయాల కల్పనతోపాటు తాగునీటి ఎద్దడి నివారణ, క్లీనింగ్ అండ్ గ్రీన్ పనులకు ప్రాముఖ్యత ఇచ్చామన్నారు. మును పెన్నడూ లేని విధంగా ఒక్కో పార్కును ఒక ప్రత్యేకతతో అభివృద్ధి చేశామన్నారు. ఇలాంటి పాలన జగన్‌కే తప్ప మరెవరికి సాధ్యం కాదన్నారు. ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో శంకుస్థాపనలు తప్ప ప్రారంభాలు లేవన్నారు. తమ కార్యకర్తలకు కమిషన్ల కోసం నామమాత్రంగా నాసిరకంగా పనులు చేపట్టిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా నాణ్యతలో రాజీపడకుండా ఐదేళ్లలో కళ్లకు కట్టినట్లు ప్రతివార్డును అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, ఎంఈ షాకీర్, డీఈ నరేష్, ఏఈ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, స్థానిక నాయకులు సురేష్, ఆంజనేయులు, భాస్కర్, మల్లికార్జున, పాల్గొన్నారు.


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

### బిర్యానీలకు ఆశపడి

# అభివృద్ధి ఆశిస్తే ఎలా..!

- మున్సిపల్ కీలక నాయకురాలు సంచలన వ్యాఖ్యలు
- పొదుపు మహిళల సమావేశంలో ముఖ్య నాయకురాలు సమక్షంలో నోరు జారిన కీలక నాయకురాలు
- అంతేస్థాయిలో మాటకు మాట ఇచ్చిన పొదుపు మహిళలు



**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** ఎన్నికల సమయంలో బిర్యానిలకు ఆశ పడి ఓట్లు వేసిన ఓటర్లు అభివృద్ధిని ఆశిస్తే ఎలా అని నంద్యాల మున్సిపల్ కీలక నాయకురాలు సంచలన వ్యాఖ్యలు చేశారు. పొదుపు మహిళల సమావేశంలో మున్సిపల్ కీలక నాయకురాలు పొదుపు మహిళలతో బిర్యానీలకు ఆశపడి అభివృద్ధిని కోరుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. మున్సిపల్ ముఖ్య నాయకురాలు సమక్షంలో కీలక నాయకురాలు నోరు జారిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. కీలక నాయకురాలి వ్యాఖ్యలకు అంతే స్థాయిలో కొందరు మహిళలు మాటకు

మిగతా 2లో

### జర్నలిస్టుల ఇళ్ల స్థలాల మంజూరుకు

# మార్గ దర్శకాలు

◆ నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అర్హత ఉన్న జర్నలిస్టులకు ప్రభుత్వ ఉత్తర్వుల నెం.535 లోని మార్గదర్శకాల మేరకు ఇళ్ళ స్థలాలను మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో ప్రభుత్వం జర్నలిస్టులకు అందజేస్తున్న హౌస్ సైట్స్‌కు సంబంధించి జర్నలిస్టు హౌసింగ్ స్కీం జిల్లాస్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో డీఆర్వో పద్మజ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ జీఓ ఎంఎస్‌నెం 535లో ఉన్న అన్ని నిబంధనలను పాటించి అర్హత ఉన్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లాలో అర్హత ఉన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న జర్నలిస్టులు, ఫీలాన్సర్స్, వెటరన్ పాత్రికేయులకు ప్రభుత్వ ఉత్తర్వుల్లో పొందుపరిచిన అర్హతలు, నిబంధనల ప్రకారం దరఖాస్తులు పూర్తి చేసిన వారికి హౌస్ సైట్స్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు

మిగతా 2లో

బిర్యానీలకు ఆశ పడి

# అభివృద్ధి ఆశిస్తే ఎలా..!

(మొదటిపేజీ తరువాయి)

మాటగా బదులు ఇచ్చారు. ఊహించని పరిణామంతో ముఖ్యనాయకురాలు తనను వ్యక్తిగతంగా కలవాలని ఆదేశించినా ఘటన నంద్యాల పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే... రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపుకోసం అధికార పార్టీ సర్వశక్తులను ఒడ్డుతుంది. అందులో భాగంగా నంద్యాల పట్టణంలోని పన్నెండవ వార్డులోని ఒక పాఠశాలలో శనివారం పొదుపు మహిళలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ రోజు సెలవుదినం కావడంతో వార్డులోని పొదుపు మహిళల లీడర్లను హాజరు కావాలని అధికార పార్టీ నాయకుల నుంచి పొదుపు సంఘాలకు ఆదేశాలు జారీ అయ్యాయి. అధికార పార్టీకి చెందిన ఒక నాయకుడి పాఠశాలలో పొదుపు మహిళల సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న పథకాలను నంద్యాల మున్సిపల్ ప్రజా ప్రతినిధులు వివరించారు. సమావేశానికి అధికార పార్టీకి చెందిన ఇద్దరు నాయకులు హాజరయ్యారు. రానున్న ఎన్నికల్లో అధికార పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. పొదుపు మహిళలను ఉద్దేశించి మున్సిపల్ కీలక నాయకురాలు మాట్లాడుతూ వార్డులో అభివృద్ధి గురించి మాట్లాడే క్రమంలో గత మున్సిపల్ ఎన్నికల్లో బిర్యానీకి ఆశపడ్డారని వ్యాఖ్యానించారు. బిర్యానీలకు ఆశపడి ఇప్పుడు అభివృద్ధిని కోరితే ఎలా అంటూ సంభోదించారు. అధికార పార్టీని కాదని మరొకరిని గెలిపిస్తే పరిస్థితి ఇలాగే ఉంటుందన్నారు. అధికార పార్టీ అభ్యర్థులను కాకుండా ఇంకొకరిని గెలిపిస్తే సమస్యలు తీరవన్నారు. వార్డుల్లో అభివృద్ధిని కోరితే ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. చివరకు అభివృద్ధిని ఆశించడం ఏమిటని ప్రశ్నల వర్షం కురిపించారు.



కొందరు పొదుపు మహిళలు జోక్యం చేసుకొని పెన్షన్లు, ఇళ్ళ పట్టాలు అందించాలని కోరిన సమయంలో కీలక నాయకురాలు పై వ్యాఖ్యలు చేశారు. కొందరు పొదుపు మహిళలు మాట్లాడుతూ కరోనా సమయంలో తమను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డు కౌన్సిలర్ తమకు నిత్యావసర వస్తువులతోపాటు కరోనా మందులను ఉచితంగా అందించారని సమావేశం దృష్టికి తెచ్చారు. మున్సిపల్ కీలక నాయకురాలు చేసిన వ్యాఖ్యలపై పొదుపు మహిళలు సమావేశంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తల తీసివేసేలా పొదుపు మహిళలతో వ్యాఖ్యానించారని బహిరంగంగానే విమర్శించారు. ఆ సమయంలో జోక్యం చేసుకున్న ముఖ్య నాయకురాలు తనను ఇంటి వద్ద కలవాలని పొదుపు మహిళలను ఆదేశించారు. ఎందుకు వస్తామని కొందరు పొదుపు మహిళలు వ్యాఖ్యానించినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. వార్డులో 63 పొదుపు సంఘాలు ఉండగా ఒక్కో పొదుపు సంఘం నుంచి ఇద్దరు లీడర్లు హాజరుకావాలని అధికార పార్టీ నాయకులు ఆదేశాలు జారీ చేస్తే సమావేశానికి సుమారు 70 మంది లీడర్లు మాత్రమే హాజరుకావడం కొసమెరుపు.

## రోడ్డు ప్రమాదంలో చిరుత మృతి

(మొదటిపేజీ తరువాయి)

జరిగిందన్నారు. అయితే ఇంత వరకు స్పందించలేదని, ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లు వేయించి వన్యప్రాణులను ప్రమాదాల బారి నుంచి కాపాడాలని అటవీ శాఖ అధికారులు, గూడెం ప్రజలు కోరుతున్నారు.

## ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిందన్నారు. వాలంటీర్లతో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వ, ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ చేయించడంలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తిస్థాయిలో పురోగతి చూపించాలని కలెక్టర్ ఎంపీడీవోలను ఆదేశించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ్‌నారాయణశర్మ, డీఆర్వో మధుసూధన్‌రావు, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేద్దాం

### - మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అరాచక పాలన చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేద్దామని టీడీపీ పాణ్యం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కల్లూరు అర్బన్ 34వవార్డులో బాబుష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. కాలనీలోని సమస్యలు తెలుసుకుంటూ వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వానికి మద్ధతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెరుగు పురుషోత్తంరెడ్డి, రామక్రిష్ణ, దాకేష్‌గౌడ్, మెహమ్మద్‌రఫి, డివి.చంద్ర, చందన్న, సులేమాన్, పెద్దబీచుపల్లి, జవ్వాజి గంగాధర్ గౌడ్, కేతూరు మధు, దొడ్డిపాడుబాష, సయ్యద్‌ఖాశీం, శ్రీనివాసరావు, సుశీలమ్మ పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న గౌరుచరితారెడ్డి

## కార్పొరేటర్ జయరాం ఆరోపణలు అర్ధరహితం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిపై 30వవార్డు కార్పొరేటర్ జయరాం చేసిన ఆరోపణలు అర్ధరహితమని 30వవార్డు వైసీపీ నాయకులు హేమలత, హరిప్రసాద్, రాజేష్, డీలర్ ఎరుకల చంద్రశేఖర్, రత్నం, సుందర్‌రాజు అన్నారు. సోమవారం శరీన్‌నగర్‌లోని యువజన సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటసాని ఎస్సీల అభివృద్ధికి పాటుపడేవారే కాని అణచివేసేందుకు కుట్ర చేయరన్నారు. 30వార్డు కార్పొరేటర్ జయరాం చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు.

## టీడీపీ హయాంలోనే గిరిజన తాండాలు అభివృద్ధి

### కేఈ శ్యామ్‌బాబు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** టీడీపీ హయాంలోనే గిరిజనతాండలు అభివృద్ధి చెందాయని టీడీపీ ఇన్‌చార్జి కేఈ శ్యామ్‌బాబు అన్నారు. మండల పరిధిలోని చెరువుతాండ, మిద్దెతాండ, చిగుర్లగుట్టతాండ, లక్ష్మతాండ, జపలతాండ, గుండాలతాండలలో బాబుష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ వెంకటస్వామి, మాజీ వైస్ ఎంపీపీ బీసీ చంద్రశేఖర్‌యాదవ్, పలువురు టీడీపీ గిరిజన నాయకులు కేఈ శ్యామ్‌బాబుకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన తాండల్లోని ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, శాలివాహన రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ తుగుగలి నాగేంద్ర, టీడీపీ నాయకులు తిరుపాల్‌నాయుడు, కొట్టాల వెంకటరామచౌదరి, శ్రీనివాసగౌడ్, లింగనేనిదొడ్డి తలారి రాముడు, జొన్నగిరి మిద్దెరవి తదితరులు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న కేఈ శ్యామ్‌బాబు

## జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల మంజూరుకు మార్గదర్శకాలు

(మొదటిపేజీ తరువాయి)

కేటాయిస్తామన్నారు. 5సంవత్సరాల అక్రిడేషన్ అనుభవం కలిగిన వారిని కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ విజయవాడ వారు గుర్తించి పంపిన ప్రాథమిక జాబితాను పరిశీలించిన అనంతరం తుది జాబితా మేరకు ఇంటి స్థలాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం నుంచి ప్రాథమిక వెరిఫికేషన్ జరిగి జిల్లాకు 328 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. జిల్లాకు వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ ఆదేశాల మేరకు సంబంధిత జాబితాను ఆయా నియోజకవర్గాల తహశీల్దార్లకు పంపించి పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. అనంతరం అర్హత ఉన్న వారికి ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయించేందుకు అవసరమైన ప్రభుత్వ భూములు లేదా అసైన్‌మెంట్ భూమి, పట్టా భూములను గుర్తించి గురువారం లోగా నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత ఆర్డీవోలను ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ళ స్థలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈసందర్భంగా జిల్లా స్థాయి మీడియా జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులు అందరికీ స్థలాలు ఇవ్వాలని కోరారు. వరుసగా ఐదేళ్లు అక్రిడేషన్ ఉండి ఏదైనా కారణం చేత ఈ ఏడాది అక్రిడిటేషన్ రాకపోతే వారిని కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఈసమావేశంలో ఐఅండ్‌పీఆర్ డీపీఆర్ఓ మల్లికార్జునయ్య, డోన్ ఆర్డీవో మహేశ్వరరెడ్డి, నంద్యాల, ఆత్మకూరు ఆర్డీవోల కార్యాలయాలు ఏవోలు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ జ్యోతిరత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

తనకు పోటీగా నిలిపేందుకు

## వైసిపికి అభ్యర్థి దొరకడం లేదు : టి.జి భరత్

**కర్నూలు మేజర్ న్యూస్ ప్రతినిధి :** కర్నూల్లో తనకు పోటీగా నిలిపేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి దొరకడం లేదని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి టి.జి భరత్ అన్నారు. 17వ వార్డు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సర్కిల్లో తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి.జి భరత్ పాల్గొని మాట్లాడారు. సిద్ధం అని చెప్పుకుంటున్న వైసీపీ నేతలు కర్నూల్లో తనను ఓడించేందుకు అభ్యర్థిని కూడా బరిలో దింపలేకపోతున్నారన్నారు. వైసీపీ అభ్యర్థి ఎవరైనా ఈసారి గెలిచేది తానేనని స్పష్టం చేశారు. పదేళ్లుగా తాము అధికారంలో లేకపోయినా ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలిచి కర్నూల్ లో అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. ఇక ప్రతి ఒక్కరూ ఓట్లు చెక్ చేసుకోవాలని ఎందుకంటే తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లు గల్లంతవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మలతారెడ్డి, కె.వి సుబ్బారెడ్డి, నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, జనసేన ఇంచార్జి అర్షద్, బాబ్జి, అనంత రత్నం, చంద్రమోహన్, వినోద్ చౌదరి, ముంతాజ్, మారుతి శర్మ, రాజ్యలక్ష్మి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిజి భరత్

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దొడ్డిబెళగల్ గ్రామంలో సిసిరోడ్డు పనులను మురళీరెడ్డి ప్రారంభించారు. గడప-గడపలో వచ్చిన 35లక్షల రూపాయలతో సిసిరోడ్డుపనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే బాలనాగరెడ్డి ఆదేశాల మేరకు కోసిగి మండలం అభివృద్ధికొరకు ప్రత్యేక నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. కోట్లాది రూపాయలతో సిసిరోడ్డు పనులు కూడా చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం పనులను ప్రారంభించారు.



సిసిరోడ్డును ప్రారంభించిన వైకాపా నాయకులు



వైకాపా నాయకుడిని పరామిర్శించిన నాయకులు

వైకాపా నాయకుడిని పరామర్శ: కోసిగి గ్రామానికి చెందిన నాడుగేని నాగరాజును వైకాపా నాయకులు మురళీరెడ్డి పరామర్శించారు. నాడుగేని నాగరాజుకు కుడికాలుకు శస్త్రచికిత్స చేయించుకొని ఇంట్లోఉన్న ఆయనను పరామర్శించడం జరిగింది. ఈయనవెంట ఎంపిపి లవకుశ ఈరన్న, బుల్లి నరసింహులు, దొడ్డి నర్సన్న, మల్లికార్జునరెడ్డి, బసిరెడ్డి, బజారి పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

**– కాంగ్రెస్‌లో చేరిన గోళ్ళ రాజేంద్ర ప్రసాద్**

**– మతతత్వ పార్టీకి చరమగీతం పాడుదాం**

**– కాంగ్రెస్ నాయకులు గోళ్ళ రాజేంద్రప్రసాద్**

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. టీడీపీ, జనసేన, వైఎస్సార్‌సీపీ పార్టీలు ఒకతాను ముక్కలన్నారు. ఆ పార్టీలకు ఓటు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లేనన్నారు. నంద్యాలకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గోళ్ళ రాజేంద్ర ప్రసాద్ సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. లక్ష్మీ



కాంగ్రెస్ పార్టీలో చేరిన గోళ్ళ రాజేంద్ర ప్రసాద్

నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో పార్లమెంట్ పరిశీలకులు బండి జక్కరయ్య పార్టీ కండువా కప్పుకున్నారు. పిసిసి ప్రధాన కార్యదర్శి చింతల మోహన్‌రావు ఆయనను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నరసింహ యాదవ్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలలోని నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామన్నారు. ప్రతి ఒక్కరు పార్టీ కోసం కష్టపడాలన్నారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లౌకిక పార్టీ అన్నారు. మతతత్వ బీజేపీకి చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముందు నుంచి తాను కాంగ్రెస్ వాదినేనని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు.

# ఆటో డ్రైవర్‌పై చెప్పుతో దాడి

**– అవమాన భారంతో ఆత్మహత్యాయత్నం**

**– నంద్యాలలో అమానుష ఘటన**

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** తన దారికి అడ్డుగా ఉన్నాడని శివానందమ్మ అనే మహిళ ఓబులేసు అనే ఆటో డ్రైవర్‌పై చెప్పుతో దాడిచేసింది. ఈ అమానుష ఘటన సోమవారం నంద్యాలలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నంద్యాల మండలం బాబానగర్‌కు చెందిన ఓబులేసు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం నూనెపల్లె నుంచి ఒక రోగిని బాలాజీ కాంప్లెక్స్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకుని వచ్చే క్రమంలో ఆసుపత్రి ఎదుట ఓబులేసు తన ఆటోను ఆపాడు. అదే సమయంలో శివానందమ్మ అనే మహిళ తన ఇంటికి వెళ్లే దారిలో ఆటో అడ్డంగా ఉందని ఆటోను వెంటనే పక్కకు తీయాలని కోపంతో తన డ్రైవర్‌తో పదేపదే హారన్ కొడుతుండగా, ఆటోలోని ఓబులేసు రోగి దిగుతున్నాడని రెండు నిమిషాలు ఓపిక పట్టాలని సైగల ద్వారా ఆమెకు సూచించారు. దీంతో ఒక్కసారిగా సహనం కోల్పోయిన శివానందమ్మ కారులో నుంచి దిగి ఓబులేసుపై తిట్ల దండకం అందుకుని ఒక్కసారిగా చెప్పుతో దాడిచేసింది. ఖంగుతిన్న బాధితుడు తనకు తీవ్ర అవమానం జరిగిందని అక్కడే సుమారు గంటపాటు నిరసన వ్యక్తం చేశారు. తనకు ఎవరూ సహకరించలేదని తనకు న్యాయం జరగదని భావించి సమీపంలోని పురుగుల మందు దుకాణానికి వెళ్లి పురుగుల మందు కొనుగోలు చేసి రోడ్డుపైనే పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు వెంటనే ఓబులేసును ఆసుపత్రికి తరలించారు. ఒక్కసారిగా



దాడిచేసిన మహిళ ఇంటి వద్ద ధర్నా నిర్వహిస్తున్న వివిధ సంఘాల నాయకులు

సంఘటన దావానంలా వ్యాపించడంతో ఓబులేసు కుటుంబ సభ్యులతో పాటు వివిధ ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు, ఆటో యూనియన్లు సంఘటనా స్థలానికి చేరుకుని చెప్పుతో దాడికి పాల్పడిన మహిళపై కఠిన చర్యలు తీసుకోవాలని నిరసన వ్యక్తం చేస్తూ దాడికి పాల్పడ్డ మహిళ ఇంటికి వెళ్లి ధర్నా చేశారు. దీంతో ఆ ప్రాంతం ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న వన్‌టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు నచ్చచెప్పే ప్రయత్నం చేసినా బాధితులు వినిపించుకోకుండా తమ నిరసనను వ్యక్తం చేశారు. దాడిచేసిన మహిళపై కఠిన చర్యలు తీసుకోవాలని తమ నిరసనను ఆపమని స్పష్టం చేశారు. బాధితుడి కుమార్తె స్వప్న స్థానిక వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఏది ఏమైనా ఒక ఆటో డ్రైవర్‌పై బహిరంగంగా చెప్పుతో దాడి చేయడం అమానుషమని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## పాస్‌పోర్టు పోయింది

నా పేరు వంశీకృష్ణ నంద్యాలలో నివాసం ఉంటున్నాను. నా పాస్‌పోర్టు నెం.W 938 3996 పోయింది. ఈ నెల అనగా ఫిబ్రవరి 8వ తేది గురువారం గాంధీచౌక్ నుంచి కోట వీధికి ఆటోలో వెళ్లే సమయంలో పాస్‌పోర్టు పోయింది. ఈ పాస్‌పోర్టు ఎవరికైనా చిక్కితే ఈ సెల్ నెంబర్ 9550865954కు తెలియజేయగలరు.

## ఆలూరు టీడీపీ టిక్కెట్ కోట్ల సుజాతమ్మకే కేటాయించాలి

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** ఆలూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోట్ల సుజాతమ్మకే కేటాయించాలని ఆస్పరి మండల మాజీ ఎంపిపి రత్నమ్మ, కృష్ణయాదవ్, మండల కన్వీనర్ తిమ్మయ్య, సొసైటీ డైరెక్టర్ తాయమ్మ, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ సంజన్నలు డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ, ప్రజాసేవకే అంకితమైన కోట్ల కుటుంబం తెలుగుదేశంలో పార్టీలో చేరేటప్పుడు కర్నూలు పశ్చిమ ప్రాంతం అభివృద్ధికై వచ్చారేతప్ప వారి సొంతలాభం కాదు, వేదావతి, గుండ్రేవుల, నగరడోన రిజర్వాయర్లు పూర్తి చేస్తే, కర్నూలు పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలమవుతుందన్నారు. నాలుగు సంవత్సరాల్లో గ్రామాల్లో అభివృద్ధిపై ధర్నాలు, రాస్తారోకోలు చేశారు. ప్రజలకు అందుబాటులో కోట్ల సుజాతమ్మ ఉంటూ, కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటుందన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మకు మరోసారి టిక్కెట్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాఘవేంద్ర యాదవ్, వార్డు మెంబర్లు వీరేష్, హంపయ్య, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపరిహారం ఇవ్వాలంటూ ధర్నా..



ఏపి రైతు సంఘం ధర్నా దృశ్యం

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** గతసంవత్సరంలో ఖరీఫ్‌సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటలు వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పూర్తిగా పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులకువేంటనే నష్టపరిహారం చెల్లించాలంటూ ఎపిరైతుసంఘం మండల కార్యదర్శి తిక్కన్న, పరమేశ్ ఆధ్వర్యంలో పలువురు రైతులు సోమవారం స్థానిక తాహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 సంవత్సరం లో ఖరీఫ్ సీజన్లో రైతులు సాగుచేసిన పంటలకు సరైన వర్షాలు కురువక పోవుడం. మరో వైపు సాగు నీరందక రైతులు తీవ్రంగా నష్టపోయారని అంతేకాకుండా పూర్తిగా అప్పులు ఊబిలో కూరుకు పోయిన రైతులను ఆదుకోవాలని అలాగే పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికిరూ10వేలు పరిహారం చెల్లించాలన్నారు. రాష్ట్రంలో 110 మండలాలను మాత్రమే కరువు ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించిందని అందులో కర్నూల్ జిల్లాలో మిగిలిన మండలాలనుకరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించినప్పటికీ మిగిలిన తుగ్గలి. కర్నూలు. క్రిష్ణగిరిమండలాలను కరువు ప్రాంతంగా ప్రకటించిక పోవుడం విచారకరం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులకు ఇన్పుట్ సబ్సిడీని రైతుఖాతాలో జమచేయాలని వారు డిమాండ్ చేశారు అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాహశీల్దారుకు అందజేశారు. కార్యక్రమంలో పలువురు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు- డిఎస్పీ

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :**

గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మిగనూరు డిఎస్పీ సీతారామయ్య, మంత్రాలయం సిఐ ఏరిషావలిలు హెచ్చరించారు. సోమవారం మంత్రాలయం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో మాధవరం పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ, రాబోవు అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఏలాంటి ఘర్షణలు లేకుండా ప్రశాంతంగా ఉండేందుకు ఇప్పటి నుంచే అవగాహన కల్పిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలపై, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ రుణాలమీద జాగ్రత్తగా ఉండాలని గ్రామస్థులకు సూచించారు.

# మద్యం బాటిళ్లు పట్టివేత

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :**

మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసిట్లు ఎస్ఐ రాజారెడ్డి తెలిపారు. నన్నూరు గ్రామానికి చెందిన గుర్రం వెంకటస్వామి అక్రమంగా మద్యం విక్రయిస్తుం డగా దాడులు నిర్వహించి 9మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎవరైనా మండలంలో బెల్టుషాపులు నిర్వహించినా, నాటుసారా, మట్కా, పేకాట లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాని ఎస్ఐ హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం



**కొలిమిగుండ్ల ,మేజర్ న్యూస్ :** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని జమ్మలమడుగు సర్కిల్ సమీపంలో సోమవారం రెండు బైకులు ఢీకొన్న ఘటనలో కల్వాటాల చెందిన హర్షవర్ధన్ 27 మృతి చెందాడు. కల్వటాల నుండి కొలిమిగుండ్లకు వస్తుండగా ఎదురుగా వస్తున్న మరో బైక్ ఢీ ఢీకొంది తీవ్ర గాయాలతో హర్షవర్ధన్ అక్కడికక్కడే మృతి చెందాడు కొలిమిగుండ్ల సీఐ గోపీనాథ్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మార్కెట్ రుసుము గెజిట్ ప్రకారం వసూలు చేయాలి



కమిషనర్ కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు పురపాలక సంఘం పరిధిలో వారపు, గొర్రెలు, పశువులు,డైలీ మార్కెట్ రుసుములు గెజిట్ ప్రకారంగా వసూలు చేయాలనిసిపిఐఎంఎల్ కార్యదర్శి రాజు, ఐఎఫ్ టీయు జిల్లా అధ్యక్షులు ప్రసాద్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి మహేంద్ర బాబు డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డికు వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ.. వేలాలు దక్కించుకున్న వారు మున్సిపల్ గెజిట్ ప్రకారం వసూలు చేయకుండా గెజిట్ అతిక్రమించి వసూళ్లు చేస్తూ, ప్రజలను వేలం దారులు దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. మున్సిపల్ ఆదాయానికి గండి పడకుండా తగు చర్యలు తీసుకుని వ్యాపార వర్గాలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసేపు, అగస్టిన్, నల్లన్న,అస్లాం, ప్రతాప్, హరి, లక్ష్మణ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# అప్రెంటీస్ విధానం రద్దు చేయాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** డీఎస్సీ నోటిఫికేషన్‌లో అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవికుమార్, నవీన్ పాటి డిమాండ్ చేశారు. అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న గాంధీ విగ్రహం ఎదుట జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు



జీవో కాపీలను దగ్ధం చేస్తున్న దృశ్యం

మాట్లాడుతూ ఉపాధ్యాయ రంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం కొత్త సమస్యలను సృష్టించడం సబబు కాదన్నారు. డీఎస్సీలో అప్రెంటీస్ విధానం రద్దు చేయాలని కోరారు. యూటీఎఫ్ నాయకులు హేమంత్‌కుమార్, యెహోషువ, తిమ్మన్న, దుర్గ, సోమన్న, హనుమన్న, రాముడు, మోహన్, ఇబ్రహీం, నారాయణరెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన జొహరాపురం ముస్లిం యువకులు



టీడీపీలో చేరుతున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** కర్నూలు నగరంలోని 18వవార్డు జోహరాపురంకు చెందిన ముస్లిం యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. జోహరాపురం జరిగిన ఈ కార్యక్రమంలో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టీజీ భరత్ వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌లో జోహరాపురం ప్రాంతనికి అత్యధిక నిధులు కేటాయిస్తానన్నారు. తన తండ్రి టీజీ వెంకటేష్ హయాంలోనే జోహరాపురంలో అభివృద్ధి జరిగిందన్నారు. ముస్లిం యువకులు పెద్ద ఎత్తున తనకు మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు. కుల, మత బేధాలు లేకుండా ప్రజలందరికీ తాను మంచి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిశీకులు శ్రీనివాసమూర్తి, జనసేన ఇన్‌చార్జి అర్షద్, టీడీపీ నేతలు మోహన్, మెహబూబ్, వెంకటేష్‌గౌడ్, శ్రీనివాసగౌడ్, ఆనంద్, శాంతమ్మ, చిట్టెమ్మ, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ మహర్షి జయంతి

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుందలో మార్కండేయ మహర్షి జయంతి కార్యాక్రమం సోమవారం పద్మశాలి బహుత్తమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.సంఘం నాయకులు, కార్యాకర్తలు మహిళలు స్థానిక బస్టాండ్ ముందు ఉన్న పెద్ద బావి వద్ద గంగిపూజను నిర్వహించి మేళాతాళాలుభజనాలతో దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయంలో స్వామి వారికి పంచామృతాభిషేకం,పుష్పాలతో ఆలంకరణ ప్రత్యేకంగా పూజలు చేసి మహామంగళారతి చేశారు.వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

సూర్య

మంగళవారం 13 ఫిబ్రవరి 2024

## ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలి..బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

**పాములపాడు, మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నిక చేసిన అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర శాప్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బానకచర్ల గ్రామం సర్పంచ్ ఆవుల జయసుధ పారిశ్రామికవేత్త ఆవుల నారాయణరెడ్డి నివాసంలో వైసిపి బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి పరిచయ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి నంద్యాలఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ ధారలు హాజరయ్యారు ఈ సందర్భంగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గ ప్రజలకు న్యాయం చేయడం కోసమే వైసిపి ప్రభుత్వం ఉందని రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే గెలుపుకు కృషి చేయాలని అన్నారు వర్గ విభేదాలు లేకుండా నాయకులందరూ కలిసికట్టుగా పనిచేసే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని ఆయన ధీమా వ్యక్తం చేశారు అంతకుముందు ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ ధార మాట్లాడుతూ తనకు రాజకీయాలు కొత్త అన్నారు ఒక్క అవకాశం వస్తే బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆధ్వర్యంలో నియోజవర్గం అభివృద్ధి చేస్తామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు రామలింగేశ్వర్‌రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ నాగరాజు, మాజీ సర్పంచ్ విజయసింహారెడ్డి, బాలిశ్వర్ రెడ్డి, మద్దూర్ సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాద్ ,జబ్బర్ బంగారం మౌలాలి, రమణారెడ్డి, రాజశేఖర్, చరణ్, కమలాకర్, రుద్రవరం సర్పంచ్ రామస్వామి, మున్నా గోపాల్ మహానంది రెడ్డి శ్రీనివాస్ గౌడ్ వెంకటేశ్వర రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అహోబిలేశుడిని దర్శించుకున్న మాజీ ఎంపీ గంగుల



మాజీ ఎంపీ గంగులను ఆశీర్వదిస్తున్న వేద పండితులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని నంద్యాల మాజీ పార్లమెంట్ సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి, ఆయన తనయుడు యువ నాయకుడు గంగుల ఫణి కృష్ణారెడ్డి సోమవారం దర్శించుకుని పూజలు చేశారు. ఆయన రాక సందర్భంగా ఎగువ దిగువ అహోబిలాల్లో ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఎగువలో స్వయంభువుగా వెలసిన నరసింహస్వామి, చెంచులక్ష్మి అమ్మవార్లను, దిగువ అహోబిలం లో వెలసిన శ్రీ ప్రహ్లాద వరద స్వామి అమృతవల్లి అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆయనను ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. వారితోపాటు అమర్ రెడ్డి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు, అహోబిలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీవీ గెలుపు కోసం 101 టెంకాయలు కొట్టిన టీడీపీ నాయకులు



దేవాలయం ముందు టెంకాయలు కొడుతున్న టీడీపీ నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు టీడీపీఇంచార్జి, మాజీఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలవాలని కోరుతూ టీడీపీ నాయకులు సోమవారం కడిమెట్లలో చెన్న కేశవస్వామికి 101 టెంకాయలు కొట్టారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే మళ్లీ చంద్రబాబు నాయుడు సీఎంగారావాలని, టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. బీవీ అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.గ్రామ కమిటీఅధ్యక్షులు సూర్యనారాయణరెడ్డి, గ్రామ నాయకులు చంద్ర, రవి, షేకన్న, ఉరుకుంద గౌడ్, దరగయ్య, ఎన్టీఆర్ అభిమాన సంఘ నాయకులు పెద్దయ్య, తిమ్మయ్య, దస్తగిరి పాల్గొన్నారు.

# వైసిపి నుండి టిడిపిలో చేరికలు



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న భూమా ప్రియ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని గొడిగినూరు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్న వారిని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డ తెలుగు దేశం పార్టీ యువనాయకులు భూమా జగత్ విఖ్యాతరెడ్డి భార్గవ్ రాములు సోమవారంపార్టీ కండువాలు కప్పి ఆధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో సూర్యనారాయణ బాలకృష్ణ చిన్న నరసింహులు సుబ్బరాయుడు వెంకటసుబ్బయ్య కొచ్చర్ల నరసింహులు ప్రతాప్ కొచ్చర్ల చిన్న నరసింహులు పవన్ కళ్యాణ్ వనిపెంట రామయ్య నాను బాలచిన్న నరసింహులు బాల అంకాల చిన్న అంకల్ పెద్ద అంకల్ నడిపి అంకాలు రమణయ్య రవి రెడ్డి పల్లె ప్రసాద్ శేఖర్ సుమారు 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా భూమా అఖిలప్రియ మాట్లాడుతూ గతంలో భూమా శోభ నాగిరెడ్డి ఉన్నప్పుడే పార్టీలో చేరిన కొందరు మన వర్గంలోనే ఉండి అవతలికి వెళ్లారని కానీ ఇప్పుడు వారి నియంతృత్వ పోగడలను సహించలేక తిరిగి సొంతగూటికి చేరుకున్నారన్నారు. వారితో పాటు మరికొందరు కొత్తవారు కూడా పార్టీలోకి రావడం జరిగింది అన్నారు పార్టీలో చేరిన వారందరూ మాపై నమ్మకంతో చేరారని వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా పార్టీలో సముచిత స్థానం కల్పిస్తా మన్నారు అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేస్తామనీ పార్టీలోచేరిన వారు తెలిపారు. మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి ప్రసాద్ రెడ్డి ప్రతాప్ రెడ్డి శేఖర్ రెడ్డి రామసుబ్బయ్య కే శ్రీ కృష్ణ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం..



నాయకులతో కలసి మాట్లాడుతున్న డాక్టర్ మాచాని సోమనాథ్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** టీడీపీ తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని డాక్టర్ మాచాని సోమనాథ్ అన్నారు. సోమవారం మండలం పరిధిలోని వేముగోడు గ్రామంలోని మాజీ ఎంపీపీ కృ పరెడ్డితో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలను టీడీపీ నాయకులను కలిశారు. అన ంతరం కేంద్రమైన గోనెగండ్లలో బాలబ్రమాచారి, కౌలుట్లయ్యనాయుడు, చెన్నలరాయడు, మాజీ మండల ఉపాధ్యక్షుడు బుడ్డప్ప లతో పాటు పలువురు టీడీపీ నాయకులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ తోనే విద్యార్థులకు, యువకులు, నిరుద్యోగులకు, రైత ణలకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## బొమ్మిరెడ్డి పల్లిలో హెూరాహెూరీగా సాగిన బండలాగుడు పోటీలు

**మొదటి విజేతగా గుంటూరు జిల్లా వృషబాలు..**



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

**వెల్దుర్తి రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లె గ్రామ సమీపాన వెలసిన పామయ్య తాత తిరుణాల సందర్భంగా సోమవారం అఖిలభారత ఒంగోలు జాతి కోడెల సీనియర్ విభాగంలో వృషభాల బండలాగుడు పోటీలను పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ,గ్రామ సర్పంచ్ ఎన్. సునీత మధుసూదన్ రెడ్డి, మండల కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్ రెడ్డి, గ్రామ వైసిపి నాయకులు ఎన్. మధు సూదన్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ బండలాగుడు పోటీలకు 15 జతల వృషభలు పాల్గొన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇందులో మొదటి విజేతగా గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, కుంచేపల్లి గ్రామానికి చెందిన పి ఆర్ మెమోరియల్ వృషభలు మొదటి బహుమతి రూ, 50,000 వేల రూపాయలను గెలుచుకున్నాయి. ఈబహుమతినివెల్దుర్తిసహకార సొసైటీ సంఘం చైర్మన్ కె వంశి రెడ్డి, గృహ సారధుల కన్వీనర్ దేశాయ్ సమీర్ కుమార్ రెడ్డి, గ్రామ వైసిపి నాయకులు ఎన్. మధు సూదన్ రెడ్డి, చక్రపాణి రెడ్డి, చేతులమీదుగా అందజేశారు.రెండవ బహుమతిని అనంతపురం జిల్లా నారాయణపురం గ్రామానికి చెందిన నజీర్ భాష వృషభలు 30,000 వేల రూపాయలను గెలుచుకున్నాయి. మూడవ బహుమతిని నంద్యాల జిల్లా, ప్యాపిలి మండలం పి ఆర్ పల్లి గ్రామానికి చెందిన మంగలి నాగయ్య వృషభలు 20,000 వేల రూపాయలను గెలుచుకున్నాయి. నాలుగవ బహుమతిని బాపట్ల మండలం బల్లికురవ గ్రామానికి చెందిన పివీఎస్ సార్ బుల్స్ వృషబాలు10,000 రూపాయలను గెలుచుకున్నాయి. ఐదవ బహుమతిని కర్నూలు జిల్లా పత్తికొండ మండలం పందికోన గ్రామానికి చెందిన ఉప్పరి సుందరప్ప వృషభలు 5,000 రూపాయలను గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీరామ్ రెడ్డి, కృష్ణారెడ్డి,జి. వెంకట పుల్లయ్య, చక్రపాణి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి,గిడ్డయ్య, రంగయ్య, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌యూ రిజిస్ట్రార్‌గా అంకన్న బాధ్యతలు



ఆర్‌యూ రిజిస్ట్రార్ ఎన్.అంకన్న

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా డాక్టర్ నాగుల అంకన్న సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టా రు. యోగి వేమన యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ నందు అసోసియేట్ ప్రొఫెసర్‌గా డాక్టర్ ఎన్.అంకన్న విధులు నిర్వహించేవారు. ఆయనను ఆర్‌యూ రిజిస్ట్రార్‌గా నియమించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. రాయలసీమ యూనివర్సిటీ కోసం కృషి చేస్తానన్నారు. అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి యూనివర్సిటీ సంక్షేమానికి పనిచేస్తానన్నారు.

## కురువ సామాజికవర్గం శశికళ కృష్ణమోహన్‌కు టీడీపీ టికెట్ ఇవ్వాలి



శశికళ కృష్ణమోహన్

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** ఆలూరు తాలూక స్థానం టీడీపీ టికెట్ కురువ సామాజికవర్గం శశికళ కృష్ణమోహన్‌కు ఇవ్వాలని పార్టీ అధిష్టానాన్ని కురువ సంఘం మండల నాయకులు కోరారు.స్థానిక సాయిబన్న దాద దర్గలో మాదాసి,మాదారి కురువ సంఘం నాయకులు సోమవారం సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా సమఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యాదర్శి ఎల్లార్తి పెద్ద దర్గన్న,కురువ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యాదర్శి గర్జప్ప,ముద్దటమాగి బీరప్ప,ఎండిహళ్లి రంగస్వామి,మార్లమడికి చంద్ర మాట్లాడారు. ఆలూరు నియోజికవర్గంలో 65 వేల జనాభ కలిగిన అతి పెద్ద కురవ సామాజిక వర్గం కావడం అందులో ఓటు బ్యాంక్ కూడా అధికంగా ఉన్నట్లు చెప్పారు.కురువ సామాజిక వర్గంకు చెందిన శశికళ పుట్టినిల్లు ఆలూరు మండలం మొలగవల్లిఅని హొళగుంద మండలం మార్లమడికి గ్రామ టీడీపీ సీనియర్ దివగంత నాయకుడు వెంకటరామప్ప కోడలని వారు గుర్తు చేశారు.రాజకియ అనుభవం కలిగిన ఆమేకు పార్టీ అధినేత నారా చంద్ర బాబునాయుడు అవకాశం కల్పిస్తే ఆమే కచ్చితంగా విజయం సాధిస్తుందన్నారు. ఎందుకం టే 2023 డిసెంబర్‌లో ఆలూరులో కురువ గర్జన కార్యాక్రమం నిర్వహించారని, కురవలను చైతన్యవంతులు తీసుకురావడానికి ఏన్నో కార్యాక్రమాలను నిర్వహించారన్నారు. అభివృద్దే ధ్యేయంగా పాటుపడే నాయకురాలు శశికళ కృష్ణమోహన్ అన్నారు. కావునా పార్టీ అధిస్టానం గుర్తించి ఆమేకు పార్టీ టికెట్‌ను కల్పించాలని కోరారు.సమావేశంలో నల్లారెడ్డి, మహేశ్, వెంకోబా, మల్లప్ప,మారెప్ప, గాదిలింగప్ప పాల్గొన్నారు.



టీడీపీ టికెట్‌ను ఇవ్వాలని నినాదాలు చేస్తున్న నాయకులు

## టీడీపీ గెలుపు కోసం యువత కష్టపడాలి: టీజీ భరత్



టీడీపీలో చేరిన మహిళలు, యువకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** వచ్చే ఎన్నికల్లో కర్నూలులో తెలుగుదేశం పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కర్నూలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరంలోని మౌర్య ఇన్‌లో 18వవార్డు జోహరాపురానికి చెందిన మహిళలు, యువకులు టీడీపీ యువనాయుడు ఆనంద్ యువసేన ఆధ్వర్యంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేఆరు. టీజీ భరత్ వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గెలిచిన వెంటనే జోహరాపురాన్ని పూర్తిగా స్థాయిలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. యువత ఈ రెండు నెలలు కష్టపడాలని సూచించారు. తాను గెలవడం వల్ల కర్నూలు మొత్తం బాగుపడు తుందన్నారు. పార్టీలో చేరిన వారిలో సతీష్, భరత్, అశోక్, గిరి ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత బాబ్జీ పాల్గొన్నారు.

సూర్య



## భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో తెదేపాలో చేరిక



తెదేపాలో చేరిన దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి భూమా అఖిలప్రియ సమక్షంలో సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల గ్రామంలో 40 కుటుంబాల వారు తెదేపాలో చేరారు. మనోహర్ బ్రహ్మానందరెడ్డి రవి మోహన్‌రెడ్డి మరియు వారి అనుచరులతో కలిపి సుమారు 40 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేయడం జరిగింది. వారిని భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్, జగత్ విఖ్యాత్ రెడ్డిలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించా రు. ఈ సందర్భంగా భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ భవిష్యత్తు బాగుండాలంటే తెదేపాతోనే సాధ్యం అని నమ్మి తెలుగుదేశం పార్టీలో చేయడం జరిగింది అన్నారు. మా నాయకత్వంలో జరిగిన అభివృద్ధి, తిరిగి రేపు అధికారంలోకి వస్తే భవిష్యత్తు గ్యారెంటీ కింద ఇచ్చే పథకాలు నచ్చి తెదేపాలోకి పలువురు రావడం జరుగుతుంది అన్నారు. వారందరికీ అండగా ఉంటామన్నారు. పడకండ్ల టిడిపి నాయకులు చింతకుంట రామశేఖర్ రెడ్డి, నేట్ల బాల పుల్లారెడ్డి, పాంపల్లే మద్దిలేటి, మాజీ కౌన్సిలర్ నరసింహులు, శివ పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా నీలకంఠేశ్వరస్వామి కళ్యాణ మహొత్సవం



పూజలు అందుకుంటున్న నీలకంఠేశ్వరుడు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :**మండల కేంద్రమైన గోనెగండ్లలోని పార్వతి, నీలకంఠేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం కన్నుల పండుగగా జరిగింది. అనంతరం ఉమావ హేశ్వరగౌరి వ్రతం చేశారు. దేవాలయ తొమ్మిదవ వార్సికోత్సం సందర్భంగా భక్తులు దేవాలయాన్ని రంగులతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక పూలతో అలంకరించి నీలకంఠేశ్వరస్మామికి మహారుద్రాభిషేకం చేశారు. భాంజీపంతులు రామారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 8 గంటలకు గణపతి పూజ, స్వామివారి నిర్మలాభిషేకం,10.30కి పంచామృతాభిషేకం, మధ్యాహ్నం 12:30కి స్వామివారి కళ్యాణం, ఉమామహేశ్వ రి గౌరి వత్రం చేపట్టారు ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హజరయ్యారు. నిర్వహకులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## బదిలీపై వెళ్లిన ఎంపీడీవోకు ఘన సన్మానం



**మిడుతూరు, మేజర్ న్యూస్ :** మిడుతూరు ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ త్వరలో జరగబోతున్న పార్లమెంటు ,అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగాఎన్నికల కమిషన్ ఆదేశాల మేర కుమిద్దూర్ ఎంపీడీవోగా జి.నాగ శేషాచల రెడ్డి అనంతపురం జిల్లాకు బదిలీపై వెళ్లారు ఎంపీడీవో జీ యన్ ఎస్ రెడ్డిని ఎంపిపీ మల్లు వెంకటేశ్వరమ్మ జెడ్పిటిసి యుగంధర్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ సుమారు మూడు సంవత్సరాల తో పాటు ఎంపీడీవోగా నిధులు నిర్వహించాడు. అందరికీ అందుబాటులో ఉంటూ మండల అభివృద్ధిని బాటలో నడిపిస్తూ వివిధ శాఖల అధికారులతో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తూ మండలాన్ని అభివృద్ధి పథకంలో నడిపించాడు. ప్రజాప్రతినిధులు అన్ని రాజకీయ పార్టీల సమన్వయంతో మండలంలో అన్ని గ్రామాలకు సమస్యలు లేకుండా నడిపించాలని వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ చైర్మన్ నాగ తులసి రెడ్డి మండల కన్వీనర్ లోకేశ్వర్ రెడ్డి నంద్యాల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి చింతలపల్లి మల్లేశ్వర్ రెడ్డి తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# మహిళ సంక్షేమం వైసీపీతోనే సాధ్యం..బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

**అక్క,చెల్లెమ్మల కోసమే ఆసరా.. డాక్టర్ దారా సుధీర్**



**మిడుతూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని తెలుగు కార్యాలయంలో అక్క చెల్లెమ్మల కోసం జగనన్న చేపట్టిన ఆసరా వెలుగులు నింపేందుకు తీసుకొచ్చిన దేశంలో మహిళలకు వెలుగు నింపిన ప్రభుత్వం వైసీపీ దేనని రాష్ట్ర షాప్ చైర్మన్ బైరెడ్డిసిద్ధార్థ రెడ్డి అన్నారు.రాష్ట్రంలోప్రభుత్వం చేపట్టిన నాటి నుంచి వైయస్సార్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి ద్వేయమని అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మహిళ సమైక్య కార్యాలయ ఆవరణంలో ఏపీఎం సుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నందికొట్కూరు నియోజకవర్గం వైఎస్ఆర్ అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి నవరత్నాల పథకాలతో అక్క చెల్లెమ్మలకు తోడుగా ఉంటానని చెప్పిన మాట ప్రకారం నాలుగో విడతలో వైయస్సార్ ఆసరా పథకం క్రింద పొదుపు మహిళ అక్కచెల్లెమ్మలకు రుణమాఫీ చేశారని ఆయన అన్నారు. మండల పరిధిలోని 596 పొదుపు సంఘాలకు మొత్తం రూ. 3,21,53,175 అక్క చెల్లెమ్మల ఖాతాలలో జమ చేశారని అందుకే ఆయన రాష్ట్రంలోని అక్క చెల్లెమ్మలంతా నాతోబుట్టువులేనని ధీమా వ్యక్తం చేశారని ఆయన అన్నారు. మహిళలు బాగుంటేనే కుటుంబాలు బాగుంటాయని ఆ కుటుంబం కూడా ఆర్థిక అభివృద్ధి చెందుతుందన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తెచ్చి వారికి తోడుగా నిలిచిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని, ఆయనను మరొక్కసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలంటే మీ అందరి ఆశీస్సులు జగనన్న మరియు డాక్టర్ దారా సుదీర్ ను, రాబోయే ఎన్నికలలో ప్రతి అక్కచెల్లములు జగనన్న గెలిపించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగావతి, జడ్పీటిసి యుగంధర్‌రెడ్డి, ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, సహకార సొసైటీ చైర్మన్ నాగ తులసి రెడ్డి మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వర్ రెడ్డి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శివరామ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ నబీ రసూల్ చింతలపల్లి మల్లేశ్వర్ రెడ్డిమల్లు శివ నాగిరెడ్డి బనురు నాగిరెడ్డి సర్పంచ్ పనిభూషణ్ రెడ్డి కార్యకర్తలు మరియు డ్వాక్రా మహిళలు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# అభిరుచి మధుకు రాష్ట్ర బీజేపీ నుంచి అభినందనలు



విగ్రహ ప్రతిష్టలో భాగంగా నాగమయ్యకు పాలు పోస్తున్న అభిరుచి మధు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ పార్టీ నిర్వహించిన పల్లెకు పోదాం విజయవంతం చేసిన నంద్యాల బీజేపీ నాయకులకు రాష్ట్ర బీజేపీ నాయకులు అభినందనలు తెలిపారు. నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో బీజేపీ అధిష్టానం పిలుపు మేరకు కార్యకర్తలు ఐక్యమత్యంగా పల్లెకు పపోదాం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈసందర్భంగాఇ ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం పల్లెకు పోదాం కార్యక్రమం చేపట్టిందన్నారు. నంద్యాల నియోజకవర్గంలో 281బూతుల్లో 220 కార్యక్రమాలు చేయడంతో రాష్ట్ర బీజేపీ అభినందనలు తెలపడం సంతోషంగా ఉందన్నారు. బీజేపీ కార్యకర్తలు అందరూ సమిష్టి కృషితో పల్లెకు పోదాం విజయవంతం చేసిన అందరికీ అభినందనలు తెలిపారు. అనంతరం నాగమ్మ, వినాయక విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్నారు. శివ పార్వతుల కల్యాణం కళ్లారా చూడడం జన్మధన్యం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో కశెట్టి చంద్రశేఖర్, కృష్ణ మూర్తి, శివసాయి, బాల ముని, ఉపేంద్రాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పతకాలు సాధించే క్రీడాకారులకే మంచి భవిష్యత్తు

**– కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, శాప్‌చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** పతకాలు సాధించే క్రీడాకారులకే మంచి భవిష్యత్తు ఉంటుందని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అన్నారు. సోమవారం కర్నూలు ఔట్‌డోర్ స్టేడియంలో జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా హాఫీజ్ ఖాన్, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా క్రీడాకారుల కోసం అనేక క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. కర్నూలులోని ఔట్‌డోర్ స్టేడియంలో బాస్కెట్‌బాల్ కోర్టు ఆధునీకరణ కోసం రూ.72లక్షలు వ్యయంతో అనతికాలంలోనే పూర్తి చేశామన్నారు. జిల్లా యువజన సంక్షేమ శాఖ సీఈవో రమణ, జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం కార్యదర్శి భానుప్రకాష్, సీనియర్ బాస్కెట్‌బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.




# పిసిసి అధ్యక్షురాలు వైయస్.షర్మిలా రెడ్డిని విమర్శిస్తే ఊరుకోం..

**వైకాపా , టిడిపి పార్టీల నుంచి 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన లక్ష్మీ నరసింహ యాదవ్**

**ఘనంగా కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యూసీ మెంబర్ డాక్టర్ ఎన్.రఘువీరా రెడ్డి జన్మదిన వేడుకలు**

**జిల్లా విస్తృతస్థాయి సమావేశం విజయవంతం.**

**నంద్యాల డి సి సి అధ్యక్షుడు జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్**



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని నంద్యాల జిల్లా అధ్యక్షులుజంగిటి లక్ష్మీ నరసింహయాదవ్ హెచ్చరించారు.సోమవారం నంద్యాల పార్లమెంట్‌జిల్లా కాంగ్రెస్ కమిటీ విస్తృతస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ అబ్జర్వర్‌బండి జకరయ్య మరియు మిగతా నాయకులు హాజరయ్యారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైఎస్ షర్మిలమ్మను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని నంద్యాల జిల్లా అధ్యక్షులు జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్ హెచ్చరించారు .ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి రాష్ట్ర బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి ఇచ్ఛాపురం నుండి మొదలుకొని కర్నూల్ వరకు ప్రతి జిల్లాలో కూడా కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించడం జరిగిందని, కొంతమంది వైఎస్ఆర్ నాయకులు గూండాలుగా మారి బాపట్లలో జరిగినటువంటి బహిరంగ సభ లో బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి షర్మిలమ్మను ఉద్దేశించి వైయస్ రాజశేఖర్ రెడ్డి కూతురు కాకపోతే బాపట్ల దాటి వెళ్ళేది కాదని చెప్పడానికి కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు కాంగ్రెస్ పార్టీ క్యాడర్ అంతా కూడా మా నాయకురాలు కోసం దేనికైనా సిద్ధం అని వైసిపి నాయకులకు హెచ్చరించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో రెండు లక్షల 40 వేల టీచర్ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి మోసంచేశారని జగన్‌రెడ్డి మెగాడీఎస్సీ అని చెప్పి 6400 ఉద్యోగాలు నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేయడం దగా చేయడం కాదా విమర్శించారు.ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్‌రద్దు చేసి వారంలో ఓపీఎస్ అమలు చేస్తానని ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సిపిఎస్ రద్దు చేసి ఓపియస్ అమలు చేస్తామని లక్ష్మీ నరసింహయాదవ్ తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా తెచ్చేది కాంగ్రెస్ పార్టీని ఇచ్చేది కాంగ్రెస్ పార్టీనేనని పేర్కొన్నారు.వైయస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర విభజన సమస్యలు నీకు కనబడట్లేదా అని ప్రశ్నించారు.వైసీపీ ప్రభుత్వం ప్రజలను దగా చేయడానికి సిద్ధమైతే మిమ్మల్ని ఇంటికి పంపడానికి జనం కూడా సిద్ధం ఉన్నారన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైకాపా టీడీపీ పార్టీల నుంచి నంద్యాల, శ్రీశైలం, పాణ్యం నియోజకవర్గాల సంబంధించి 200 మంది పార్టీలో చేరారు అందులో నంద్యాల నియోజకవర్గం నుంచి గోళ్ల రాజేష్, అబ్దుల్ మజీద్ , అసిఫ్ మరియు వారి అనుచరులు,పాణ్యం నియోజకవర్గం నుంచి రవి , సుందర్, అబ్దుల్లా వారి అనుచరులు,శ్రీశైలం నియోజకవర్గం నుంచి సుకన్య, అహ్మద్, వారి అనుచరులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధనంగా ఆహ్వానించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యుసి సభ్యులు డాక్టర్ ఎన్ రఘువీర రెడ్డి 67వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ కేక్ కట్ చేసి కార్యకర్తలతో జన్మదిన వేడుకల్ని చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల మోహన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు బోయ రమణ, అబ్దుల్ రెహ్మాన్, బరగొడ్ల హుస్సేన్ బాషా , మణపటి శ్రీనివాస్, ఇబ్రహీం, కరాటేబాలకృష్ణ, మరిసెట్టీ సునీత, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాలు యాదవ్, సుబ్బు, వడ్డే సాంబశివుడు, నంద్యాల నియోజకవర్గం కో ఆర్డినేషన్ సభ్యులు ఫరూఖ్, అసార్‌ఇస్మాయిల్, సుంకాన్న, నంద్యాల యస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నాగాలింగం, సేవాదళ్ మహిళ నాయకురాలు జయలక్ష్మి, సునీత, ఆళ్లగడ్డ నియోజకవర్గం కోఆర్డినేషన్ సభ్యులు చాకలి పుల్లయ్య, రాష్ట్ర బీసీ సెల్ కో ఆర్డినేటర్ రాంభూపాల్ యాదవ్, జిల్లా కార్యదర్శులు నాగరాజు, ముజిబ్, దస్తగిరి, రవి కుమార్, శిరివెళ్ల మండల అధ్యక్షులు లక్ష్మి నరసింహ ,మహానంది మండల అధ్యక్షులు శంషులు, సూర్యనారాయణ, రుద్రవరం మండల అధ్యక్షులు శ్రీనివాసులు ,అబ్దుల్ రెహ్మాన్, మరియు మిగతా నాయకులు కార్యకర్తలు అభిమానుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సూర్య



## 1104 యూనియన్ సంస్థ కాదు వ్యవస్థ

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** విద్యుత్‌సంస్థల అభివృద్ధికి కృషి చేస్తున్న ఏపీ ఎలక్ట్రిక్‌సిటీ ఎంప్లాయీస్ యూనియన్(1104) ఒక సంస్థ కాదు ఒక వ్యవస్థ అని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.క్రిష్ణయ్య తెలిపారు. సోమవారం యూనియన్ 75వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని విద్యుత్ భవన్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కార్మికుల హక్కుల కోసం ఏర్పాటైన యూనియన్ వారి అభివృద్ధి, సంక్షేమం కోసం ముందుండి నడిపిస్తుందన్నారు. ముఖ్యంగా విద్యుత్ సంస్థలోని ఉద్యోగుల, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడి సాధించిన విజయాలను నిరంతరం కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ అధికారి ఉమాపతి, ట్రాన్స్‌కో ఎస్ఈ రామక్రిష్ణ, ఎస్ఏవో రాఘవరావు, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తిరుమలయ్య, యూనియన్ ప్రాంతీయ అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర్‌రావు, గణేష్, నాగశేషులు, బెళగల్ హుసేన్, సతీష్ పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న దృశ్యం

## బుగ్గరామేశ్వరుని కళ్యాణ ముహూర్తం ఖరారు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కాల్వబుగ్గలో వెలసిన శ్రీభ్రమరాంబిక బుగ్గరామేశ్వరుని శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో కళ్యాణం నిర్వహించడానికి సోమవారం ఆలయ ఈవో డీఆర్‌కెవి.ప్రసాద్, చైర్మన్ గుర్రాల చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన కల్లె లక్ష్మినారాయణశర్మ ముహూర్తం ఖరారు చేశారు. మార్చి 8వతేదీ తెల్లవారుజామున స్వామివార్ల కళ్యాణం నిర్వహించనున్నారు. మార్చి 7వతేదీ నుంచి 12వదదేఈ వరకు శివరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నాగతిరుపాల్, ఆలయ ధర్మకర్త మండల సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



ముహూర్తం ఖరారు చేస్తున్న దృశ్యం

## ఎస్సీ కాలనీలో సమస్యలు కనిపించవా

**దేవనకొండ మేజర్ న్యూస్ :** మండల అధికారులకు,నాయకులకు మండల పరిదిలోని కుంకనూరు గ్రామం యస్‌సి కాలనీలో సమస్యలు కనిపించవా అని కుంకనూరు గ్రామ వైకాపా నాయకులు చిన్న వెంకన్న అన్నారు.సోమవారం యస్‌సి కాలనీ వాసులతో కలిసి వారు విలేకరులతో మాట్లాడుతూ దేవనకొండ టర్నింగ్ దగ్గర గత కొన్ని రోజుల క్రితం 5లక్షలు మండల యంపిపి నిధుల పేరుతో కాలువ నిర్మాణం చేపట్టాలని ప్రయత్నించారు.అయితే అక్కడ నివాసులు ఎవరూ లేరన్న సంగతి వారికి తెలిసి కూడ కేవలం వారి స్వార్థం కొరకు నకిలీ తీర్మాణాలు సృష్టించుకొని ఇలాంటి పనులు చేపట్టాలని చేడటం సిగ్గుచేటన్నారు.వారికి నిజంగా గ్రామ ప్రజలకు అభివృద్ధి చేయాలనే వుద్దేశం ఉంటే ఒక్కసారి గ్రామంలోని యస్‌సి కాలనీలో పర్యవేక్షించాలని కోరారు.గత కొన్నేళ్లుగా యస్‌సి కాలనీలో మంచి నీటి సరఫరా కాకపోవడంతో కాలనీ వాసులు ఏ విదంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయాలను గడప గడప కార్యక్రమంలో మంత్రి జయరాంకు కూడ విన్నవించామని కానీ ఇప్పటి ఏ ఒక్క అధికారి,నాయకులు కూడ స్పందించలేదన్నారు.కాబట్టి టర్నింగ్ దగ్గర మంజూరు చేసుకున్న నిధులతో యస్‌సి కాలనీలో నీటి సరఫరాకు ఉపయోగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మునయ్య,లక్ష్మణస్వామి,రమేష్,తదితరులు పాల్గొన్నారు.



షర్మిల నాయకత్వంతో

## కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయం సాధిస్తుంది

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల నాయకత్వంతో రాష్ట్రంలో రాజన్న రాజ్యం వస్తుందని,పార్టీ తిరుగులేని విజయం సాధిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యాదర్శి, తాలూక ఇన్‌చార్జీ చిప్పగిరి లక్ష్మినారాయణ ధీమా వ్యక్తం చేశారు. హొళగుందలో టీబీపీ అతిథి గృహంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. షర్మిల తన తండ్రి వైఎస్సార్ ఆశయ సాధనకు అనుగుణంగా ఆమే పని చేస్తున్నారన్నారు. ఆమే పిసీసీ బాధ్యతలను చేపట్టిన అనంతరం రాష్ట్రంలో పర్యటించడంతో అధికార పార్టీకి భయం పుట్టుకుందన్నారు. ఆలూరు నియోజివర్గం అభివృద్ది కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు.హొళగుంద మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర మంత్రి గుమ్మనూర్ జయరాం సోదరుడు నారాయణస్వామి ఆస్పరి జడ్పిటిసి మాదిగ సామాజిక వర్గానికి చెందిన దొరబాబును ఫోన్‌లో నాన దుర్భాషలాడారని, బెదరింపులకు గురి చేసిన నారాయణస్వామిపై వెంటనే ఎస్సీఎస్టీ అట్రాసిటి కేసును నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సోషియల్ మిడియాలో చిన్న పోస్టులు పెడితేనే కేసులు పెడుతారని ఏకంగా ఎలక్ట్రానిక్ మీడియాలో వార్తలు వస్తున్న కేసును నమోదు చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదేవిధంగా హెబ్బటం గ్రామంలో రైతుల గడ్డివామిలు కాలిపోయి నష్టపోయారని పశువులకు పశుగ్రాసం కొనగోలు చేసేందుకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం కల్పించాలని కోరారు. ఈ కార్యాక్రమంలో నాయకులు మంగయ్య, జిల్లా సహాయ కార్యాదర్శి అమానుల్లా, లింగంపల్లి రామాంజినేయులు, పరసప్ప, మహేశ్, గోవిందు, వీరాంజనేయులు, రంగన్న పాల్గోన్నారు.



మాట్లాడుతున్న ఇన్‌చార్జీ లక్ష్మినారాయణ

## అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించండి

– జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్‌రావు



వినతులు స్వీకరిస్తున్న డీఆర్‌వో

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** జగనన్నకు చెబుదాం- స్పందన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్‌రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను డీఆర్‌వో మధుసూధన్‌రావు స్వీకరించారు. ఈ సందర్భంగా డీఆర్‌వో మాట్లాడుతూ స్వీకరించిన అర్జీలకు తప్పనిసరిగా ఎండార్స్‌మెంట్ అందజేసేలా చర్యలు తీసుకోవడంతోపాటు అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్‌మెంట్‌ను కార్యాలయం వద్దకు పిలిపించి ఎండార్స్‌మెంట్ అందజేసేలా చర్యలు తీసుకోవాలని, దీని వల్ల అర్జీదారులలో సంతృప్తి స్థాయి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని డీఆర్‌వో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాసరరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగప్రసన్నలక్ష్మి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహిస్తాం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** త్వరలో జరిగే ఎన్నికల్లో ఎలాంటి లోపాలు జరుగకుండా చర్యలు తీసుకుంటామని కర్నూలు రూరల్ తహసీల్దార్ బి.రామాంజులు నాయక్ పేర్కొన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ ఎని నకలు సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల విధుల్ల తప్పా ఇతర విధుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంటుందన్నారు. కావునా ప్రజలు సహకరించాలని కోరారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ రామాంజులునాయక్

## పెండింగ్ రోడ్డు పనులు పూర్తి చేయాలి

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని ఉల్చాల నుంచి రేమట గ్రామానికి చేపట్టిన రోడ్డు నిర్మాణం పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ సోమవారం కలెక్టర కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఆర్‌అండ్‌డీ ఎస్ఈ నాగరాజును కలిసి వినతిపత్రం సమర్పించారు. రవికుమార్ మాట్లాడుతూ రెండు కిలోమీటర్ల దూరం రోడ్డు పెండింగ్ ఉందని, వెంటనే ఈ నిర్మాణం పూర్తి చేయాలన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా గ్రామీణ బంద్ పారిశ్రామిక సమ్మెను

## జయప్రదం చేయండి

**కోడుమూరు:, మేజర్‌న్యూస్ :** కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక విదానాలకు కార్మిక కర్శక చట్టాలను కాలరాస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16న తలపెట్టిన గ్రామీణ బందును జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జగన్నాథం ఏఐటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నెప్పలు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి అధ్యక్షతన తెలుగుదేశం, సిపిఐ సిపిఎం,ప్రజాసంఘాల సమావేశం సోమవారం జరిగింది. సిపిఐ మండల కార్యదర్శి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జగన్నాథం ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నెప్పలు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు చట్టాలను, కార్మిక చట్టాలను, కాల రాస్తుందని అన్నారు. ప్రధానమంత్రి మోడీ కేంద్రం లోని ప్రభుత్వ రంగ ఆస్తులను, కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టుతున్నాడని, వారి కోసమే ప్రత్యేకమైన చట్టాలను తీసుకొస్తున్నారని వారు ధ్వజమెత్తారు. రైతుల భూములను లాక్కునే విధంగా, పారిశ్రామిక రంగాల్లో కార్మికులు సమ్మెలు చేయకూడదనే విధానాన్ని తీసుకువస్తున్నాడని వారు విమర్శించారు. కేంద్రంలోని రైలు విమానం ఆహార భద్రత ఇన్సూరెన్స్ వంటి రంగాలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టి ప్రధానమంత్రి మోడీ దేశ ప్రజలకు తీరని అన్యాయం చేశారని అన్నారు. రైతు చట్టాల కోసం 13 నెలలుగా ఢిల్లీలోని ప్రధాన రహదారులను దేశంలో అన్ని రైతు సంఘాలు కలిసి నిర్బంధించిన కారణంగానే ప్రధానమంత్రి యూ టర్ను తీసుకొని రైతు నల్లచట్టాలపై క్షమాపణలు కోరిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. దేశంలోని ఆస్తులను అదానీ అంబానీ వంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నాడని విశాఖ ఉక్కు అందుకు ఉదాహరణగా నిలిచిందన్నారు. ఇటువంటి మోడీ మూడవసారి అధికారంలోకి వస్తే దేశం అధోగతి పాలు కావలసి వస్తుందని వారు తెలిపారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి గఫూర్ సిఐటియు నాయకులు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓడించడానికి అందరూ కంకణబద్ధులు కావాలని, మోడీ తీసుకున్న చట్టాలకు వ్యతిరేకంగా గ్రామీణ బంద్ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు హనుమంతప్ప, టిఎన్టియుసి నాయకులు గోపాల్ నాయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక హెూదాను విస్మరించారని, పోలవరం పనులు నిలిచిపోయాయని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా కార్యదర్శి శేషు కుమార్ అధ్యక్షులు మునిస్వామి లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి తీరని ద్రోహం చేసిందని అన్నారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో ప్రత్యేకమైన నిధులు కేటాయించలేదని,అదేవిధంగా వ్యవసారంగానికి తూట్లు పొడిచేలా వివిధ రకాల చట్టాలను తీసుకొస్తున్నారని, యంత్రాల పేరుతో వ్యవసాయాన్ని చేస్తే వ్యవసాయ కార్మికులకు పని దొరకని పరిస్థితులు ఏర్పడుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బడి సాగౌడ్, మోటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు దూళ్ల భాస్కర్, నాగరాజు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు రాముడు రాజు, మునుస్వామి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తిమ్మప్ప, నాగేష్, ఏఐటీయూసీ నాయకులు చిన్న రాముడు, మధు, ఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామి, అంజి, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు బజారి, సుంకన్న తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న జగన్నాథం

# మహిళలకు వైఎస్సార్ ఆసరా భరోసా

## - ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి


చెక్కును అందజేస్తున్న దృశ్యం

కల్లూరు, మేజర్‌న్యూస్: వైఎస్సార్ ఆసరా పథకం మహిళలకు భరోసాను ఇస్తుందని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం కల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో వైఎస్సార్ ఆసరా 4వ విడత సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్ పేద మహిళల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అనంతరం సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కేక్ కట్ చేశారు. మహిళలకు చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాలకు ఇన్‌పుట్ సబ్సిడీ జమ చేయాలి


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కల్లూరు, మేజర్‌న్యూస్: రైతుల ఖాతాలకు ఇన్‌పుట్ సబ్సిడీ జమ చేయాల ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదరి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కల్లూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం మండల కార్యదర్శి కృష్ణ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి, సీఐటీయూ మండల కార్యదర్శి మధు మాట్లాడుతూ 2023 ఖరీఫ్ సీజన్‌లో రైతులు వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయాయన్నారు. వెంటనే రైతులకు ప్రభుత్వం సబ్సిడీ జమ చేయాలన్నారు. అనంతరం కల్లూరు తహసీల్దార్ మునివేలుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ఈశ్వరయ్య, మద్దయ్య, పుల్లన్న, ఆంజనేయులు పాల్గొన్నారు.

# బాపురం శ్రీరామ మందిరానికి రూ.20 వేలు విరాళం


శ్రీరామ మందిరానికి 20 వేలు అందిస్తున్న విరుపాక్షి

హాలహర్వి, మేజర్‌న్యూస్ : హాలహర్వి మండలంలోని బాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరాముల ఆలయం ధ్వజస్థంభంనకు ఆలూరు వైసిపి ఇంచార్జి విరుపాక్షి 20 వేలు విరాళం అందించారు.సోమవారం వారు చిప్పగిరిలోని విరుపాక్షి నివాసంలో శ్రీరామ మందిరానికి నూతన ధ్వజస్థంభం ఏర్పాటుకు సహకరించాల్సిందిగా కమిటి నిర్వహకులు కోరగా వెంటనే స్పందించిన విరుపాక్షి తనవంతుగా 20 వేలు విరాళం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామచంద్రుడు అందరివాడని వారు సూచించిన రామాయణం కావ్యం నుండి భారత ప్రజలు ఎన్నో నీతులు నేర్చుకున్నారని తండ్రిమాట జవదాటని వ్యక్తి శ్రీరాముడని అన్నారు. కార్యక్రమంలో పచ్చారువల్లె రాంరెడ్డి,డాక్టర్ కృష్ణ,బసవరాజ్ గౌడ, బిలేహాల్ నాగరాజు, గూళ్యం రవి, పార్థన, మల్లేష్, సదానంద పాల్గొన్నారు.

# 16న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి


తహశీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు,

ఆలూరు, మేజర్‌న్యూస్ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16న ప్రజసంఘా ల ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర నాయకులు భూపేష్,సిపిఎం మండల కార్యదర్శి షాకిర్‌లు కోరారు. సోమ వారం ఆలూరులోని జ్యోతిబసు భవన్‌లో సిఐటియు జిల్లా నాయకులు నారాయణస్వామి ఆద్వర్యంలో చేపట్టిన అఖిలపక్ష నాయకుల సమావే శంలో వారు మాట్లాడుతూ రైతుల సమస్య లను తీర్చాలని వారికి పరిహారం అందించాలని కోరుతూ రవాణా, గ్రామీణ రంగాలు అందరూ బంద్ చేపడుతున్నట్లు వారు తెలిపారు.అంతకుముందు నష్టపోయి న రైతాంగాన్ని ఆదుకోవాలని వారికి ఖరీఫ్,రబీ ఇన్‌పుట్ సబ్సిడిలు అందించాలని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం భీమా పరిహారం అందించాలని తహశీల్దార్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఈరన్న, గోపాల్, శివ, మైనా పాల్గొన్నారు.

# పైప్‌లైన్ నిర్మాణ పనులకు భూమి పూజ


పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

తుగ్గలి, మేజర్‌న్యూస్: రాంపల్లి గ్రామంలో రూ.40లక్షలతో శాశ్వతం గా తాగునీటి సమస్యను పరిష్కరిం చేందుకు పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు మార్కెట్‌యార్డు మాజీ వైస్‌చైర్మన్ బి.నాగభూషణ్‌రెడ్డి, సర్పంచ్ మనేంద్రలు తెలిపారు. సోమవారం పైప్‌లైన్ నిర్మాణ పనులకు పూజలు చేసి పనులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎంగా జగన్, ఎమ్మెల్యే శ్రీదేవమ్మను మరోసారి గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ హనుమంత, సచివాలయ ఇంజనీర్ సుమన్, మాజీ ఉపసర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి, వైసీపీ నాయకులు చక్రవర్తి, చిట్యాల రాజు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధం..!

## - 'సిద్ధం' సభ పోస్టర్లను ఆవిష్కరించిన బుట్టా రేణుకా


సిద్ధం సభ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఎమ్మిగనూరు, మేజర్ న్యూస్:సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడొచ్చినా తాము ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మిగనూరు వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుకా పేర్కొన్నారు. ఈ నెల 18న అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగే ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి 'సిద్ధం' సభను జయప్రదం చేసేందుకు గాను పట్టణ, గ్రామీణ ప్రజాప్రతినిధులు, నాయకులతో ఆమె సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం "సిద్ధం" సభకు సంబంధించిన పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ మరో రెండు నెలల్లో జరిగే ఎన్నికలకు వైసీపీ శ్రేణులను ముఖ్యమంత్రి సిద్ధం చేశారని, తాము కూడా కార్యచరణను రూపొందించుకొని ప్రజల్లోకి వెళ్లేందుకు సంసిద్ధంగా ఉన్నామన్నారు. ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి ఆశీస్సులు, ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి ల సహకారంతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పర్యటించి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన నవరత్నాలను ప్రజలకు గుర్తు చేసి ఓట్లు అడుగుతామన్నారు. అలాగే ఆయా గ్రామాల్లో నాడు-నేడు కింద చేపట్టిన అభివృద్ధి పనులు, రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు, ఇతర భవనాలను చూపి జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమం, అభివృద్ధే నా గెలుపుకు సోపానంగా మారుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆమె భర్త బుట్టా నీలకంఠప్ప, మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ రఘు, వైస్ చైర్మెన్ నజీర్ అహ్మద్, టౌన్ బ్యాంక్ చైర్మెన్ యుకె.రాజశేఖర్, పట్టణ పార్టీ అధ్యక్షులు బుట్టా రంగయ్య, నాయకులు రియాజ్‌అహ్మద్, సునీల్ కుమార్, యుకె.వీరేంద్ర, కౌన్సిలర్లు రాజారత్నం, ఖాశీం వలి, నాగేషప్ప, నీలకంఠ, పూజేశ్వరి, స్వాతి, అంపమ్మ, సుధాకర్, వాహిద్, ఇసాక్, అమానుల్లా, అబ్రార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీకి పునాది మాతోనే... వైసీపీ పార్టీ ఏ ఒక్కరిది కాదు

## మీరు కోసిన గడ్డికి తాళ్ళు కట్టే రకం



కోడుమూరు, మేజర్‌న్యూస్: మా ప్రియతమ నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపిస్తే కోడుమూరులో మొట్టమొదటిగా ఏర్పాటు చేసింది కోట్ల హరిచక్రపాణిరెడ్డితో పాటుగా మేము ఉన్నామని, నిన్న గాక మొన్న కాంగ్రెస్ నుండి వైసీపీలో చేరి కోసిన గడ్డికి తాళ్ళుపరిచి విభేదాలు సృష్టించి పార్టీలో చిన్నాభిన్నం చేసింది మీరు కాదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వర్గం నాయకులు కోడుమూరు కౌలుట్ల నాయుడు లు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసిపి జిల్లా యూత్ వింగ్ కార్యదర్శి బలరాం నాయుడు, గోరంట్ల సర్పంచ్ బాలకృష్ణ, వల్లూరు అయ్యప్ప లు ఏర్పాటుచేశారు. ప్రియతమ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి బొమ్మతోనే 2014లో మణి గాంధీని 52,000 మెజార్టీతో గెలవడం జరిగిందని, అయితే తిరిగి 2019 ఎన్నికల్లో జరదొడ్డి సుధాకర్,కోట్ల హరి చక్రపాణి రెడ్డి బేటి అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో టికెట్ తీసుకుని 43 వేల ఓట్లతో గెలిపించుకోవడం జరిగిందని,మీరు మాత్రమే ఎమ్మెల్యే గా సుదాకర్ గెలిపించామని ప్రగల్భాలు పలకడం మంచిదికాదని వారు హితవు పలికారు. కోట్ల హర్ష వర్గీయులమని చెప్పుకునే రమేష్ నాయుడు, ప్రవీణ్, లింగన్న, లింగమయ్య, సోమన్న, మాధులు అనే నాయకులంతా గతంలో ఏ పార్టీలో పని చేశారో చెప్పాలన్నారు. మీది కూడా పార్టీలు మారిన చరిత్రేనని వారు పేర్కొన్నారు. మాపై వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదని హితవు పలికారు. వైసిపి సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి పై మాకు ఎలాంటి తప్పుడు అభిప్రాయం లేదని మాకు కోట్ల హర్ష అంటే గౌరవమేనని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. 2014లో ఎంపీటీసీగా కృష్ణారెడ్డి భార్య గెలిస్తే అప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎంపీపీ అభ్యర్థికి మద్దతు ఇవ్వలేదా అని వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యే సుధాకర్ సహకరిస్తేనే కృష్ణారెడ్డికి సొసైటీ అధ్యక్ష పదవి వచ్చిందని వారు పేర్కొన్నారు. తాను పాలు, టీ అమ్ముకొని పైకొచ్చానని, నీవేమో సొసైటీలో రైతులు ఇచ్చిన కమిషన్లతో బతుకుతున్నావని కృష్ణారెడ్డి పై విమర్శలు సంధించారు. ఈ సమావేశంలో ముడుమలకుర్తి సర్పంచ్ మల్లేష్, వర్కూరు అయ్యప్ప, వెంకటేష్, గోపాల్ పాల్గొన్నారు.

## కరువు సహాయక చర్యలు

# వెంటనే చేపట్టాలి : ఏఐకెఎస్

బేతంచెర్ల, మేజర్‌న్యూస్ : బేతంచెర్ల మండలంను ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించినప్పటికీ సహాయక చర్యలు చేపట్టకపోవడం దారుణమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘము జిల్లా ఉపాధ్యక్షుడు వి.సుబ్బారాయుడు అన్నారు. మండలంలో వర్షాభావ పరిస్థితులపై ఆధారపడి రైతులు వివిధ రకాల పంటలు వేశారని ,అదేవిధంగా దేవాదాయ భూములను కౌలు ద్వారా రైతులు సాగుచేశారని వర్షాలు లేక రైతులు నష్టపోతున్నారని కావున వారికి కూడా కౌలు సహాయక చర్యలు చేపట్టి కౌలు రద్దు చేయాలని వారు కోరారు. వ్యవసాయ కూలీలు ఉపాధి పని దినాలు పెంచి వారిని ఆదుకోవాలని అన్నారు.రైతులను ఆదుకోవడానికి హంద్రీ నీవా సృజల స్రవంతి పథకం ద్వారా గుటూ పల్లె చెరువును నీటితో నింపాలని,ప్రతి పేద కుటుంబానికి కరువు భత్యం క్రింద 35 కేజీల బియ్యం,నిత్యావసర సరుకులు ఆరు నెలల పాటు ఉచితంగా ఇవ్వాలని కోరుతూ సోమవారం తహశీల్దార్ జీవన్ చంద్రశేఖర్ కు వినతిపత్రాన్ని అందచేశారు.ఈ కార్యక్రమంలోటి.పద్మావతి, డి.శ్రీనివాసులు, ఎం శేఖర్,శివారెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రుద్రగౌడ్‌ను కలిసిన బుట్టా రేణుకా..!

## - మద్దతుపై హామీ ఇవ్వని రుద్రగౌడ్

## - అందరితో చర్చించి చెబుతానన్న గౌడ్

## - పట్టణ, మండలాల నాయకులతోనూ బుట్టా భేటీ


రుద్రగౌడ్‌ను కలిసి బయటకు వస్తున్న బుట్టారేణుకా

ఎమ్మిగనూరు, మేజర్ న్యూస్: రాష్ట్ర లింగాయితీ కార్పొరేషన్ చైర్మెన్ రుద్రగౌడ్ ను వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుకా ఎట్టకేలకు సోమవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. బుట్టాకు టికెట్ ఖరారు అయినప్పటి నుండి ఎమ్మిగనూరుకు పలుమార్లు వచ్చినా రుద్రగౌడ్ ను ఆమె కలవకపోవడంతో ఆయన వర్గీయులు అసంతృప్తికి లోనయ్యారు. దీంతో ఆమె సాయంత్రం గౌడ్ ను కలిసి ఎన్నికల్లో గెలుపుకు సహకరించాలని బుట్టా ను కోరగా అందుకు ఆయన ప్రతికూలంగా స్పందించారని సమాచారం. ఐదేళ్లలో నా కార్యకర్తలకు ఏ ఒక్క పని చేయించలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారట రుద్రగౌడ్. ఈ సారి రాజకీయాలకు దూరంగా న్యూట్రల్ గా ఉండాలి అనుకుంటున్నానని రుద్రగౌడ్ అనగా ఇకపై అలా జరగదు ...మీ వర్గానికి ప్రాధాన్యత ఇస్తానని బుట్టా హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. అయితే రుద్రగౌడ్ విముఖంగానే కుటుంబ సభ్యులు, కార్యకర్తలతో చర్చించి ఏ విషయం చెబుతానన్నట్లు తెలిసింది. ఇదిలావుండగా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి రుద్రగౌడ్ తో పాటు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులను బుట్టా పిలువకపోవడంతో కొందరు నాయకులు అసంతృప్తికి లోనై ఆదివారం ఎమ్మెల్యే కు కూడా ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఈ విషయం పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో రావడంతో కొందరు ఆమె తీరుపై పార్టీ అధిష్టానానికి కూడా ఫిర్యాదు చేసినట్టు సమాచారం. దీంతో ఆమె ఆదివారం సాయంత్రం నుండే దిద్దుబాటు చర్యలు చేపట్టారు. సోమవారం కూడా ఆమె పట్టణ, మండలాల నాయకులకు కబురు పెట్టి పిలిపించుకొని మాట్లాడారు. ఇక ఉదయం బుట్టా రేణుకా, ఆమె భర్త నీలకంఠప్పను ఎమ్మెల్యే పిలిపించి దాదాపు 20 నిమిషాలు పాటు అసంతృప్తుల విషయం చర్చించారు. కొందరు నాయకుల చెప్పుడు మాటలు వినవద్దని, అందరినీ కలుపుకుపోవాలని ఎమ్మెల్యే సూచించారట. ఎట్టకేలకు ఆమె అందరినీ కలిసి మద్దతు కోరడంతో అసంతృప్తులు చల్లారినా రుద్రగౌడ్ విషయంలో ఇంకా స్పష్టత రావాల్సిన ఉంది.

సూర్య
మంగళవారం 13 ఫిబ్రవరి 2024

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం


అర్జీలు స్వీకరిస్తున్న ఎస్పీ

**– ఎస్పీ జి.కృష్ణకాంత్**

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను విచారణ జరిపి న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ అన్నారు. సోమవారం నగరంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుంచి ఎస్పీ వినతులు స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి 76ఫిర్యాదులు వచ్చాయి. వాటిలో కొన్ని ఫిర్యాదులు.

– నా పొలాన్ని అన్యాయంగా రిజిస్టర్ చేసుకోవాలని సాగులో ఉన్న జొన్న పంటను దొంగలించుకున్నారని హోళగుంద మండలం హెబ్బటం గ్రామానికి చెందిన మహేష్ ఫిర్యాదు చేశారు.

– నా ఇంటికి రస్తా లేకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆస్పరి గ్రామానికి చెందిన షేక్షావలి ఫిర్యాదు చేశారు.

– ఆర్మీ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఆత్మకూరుకు చెందిన దుర్గాప్రసాద్ రూ. 7లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు బాలాజీనగర్‌కు చెందిన తాహెరా, సాజిదాలు ఫిర్యాదు చేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, లీగల్ అడ్వైజర్ మల్లికార్జునరావు, సీఐలు పాల్గొన్నారు.

## 12 మందికి జైలు శిక్ష

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని పలు ప్రాంతాల్లో సోమవారం పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 16మందిని అరెస్టు చేశారు. వారిలో 12 మందికి రెండురోజుల జైలుశిక్ష, నలుగురికి ఒక్కొక్కరికి రూ. 2వేలు చొప్పున మొత్తం రూ. 8వేలు జరిమానా విధించారు.

## ముఖ్యమంత్రిని కలిసిన పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే

**నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధికి సహాయం అందిస్తాం**



**వెల్దుర్తి,మేజర్ న్యూస్ :**తాడేపల్లిలోని సీఎం వైయస్ జగన్ మోహన్‌రెడ్డి క్యాంపు కార్యాలయం నందు సోమవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డిని పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవమ్మ మరియు కుమారుడు కంగాటి రామ్మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పత్తికొండ నియోజకవర్గం సమస్యలపై చర్చించారు. ఎందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సానుకూలం గా స్పందించి నియోజకవర్గ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చేసినట్లు పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తెలియజేశారు.

## రైల్వేలో ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేశాడు



బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ రఘువీర్‌రెడ్డి

**– న్యాయం చేయాలంటూ ఎస్పీకి ఫిర్యాదు**

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** తనకు రైల్వేలో ఉద్యోగం ఇప్పిస్తానని గుంతకల్లుకు చెందిన రవీంద్ర అనే వ్యక్తి రూ. 4లక్షలు తీసుకుని మోసం చేశాడని, తనకు న్యాయం చేయాలంటూ కొలిమిగుండ్ల మండలం కల్వటాల గ్రామానికి చెందిన గైబుషావలి అనే యువకుడు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఎస్పీ రఘువీర్‌రెడ్డి పాల్గొని బాధితుల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. పరిష్కారమయ్యే ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశించారు. అలాగే స్పందన ఫిర్యాదులు పునరావృతం కాకుండా చట్టపరిధిలో బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా 102మంది బాధితులు జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదులను అందించారు. ఫిర్యాదుదారులకు ఓంకారం దేవస్థానం వారు భోజన వసతిని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ రవీంద్ర, ఎస్ఐ హరినాథ్‌రెడ్డిలు ఉన్నారు.

## ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించండి


వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ భార్గవతేజ

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ అధికారులు ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి వాటిని పరిష్కరించాలని నగర కమిషనర్ భార్గవ తేజ ఆదేశించారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పరిధిలోని రాధానగర్, అశోక్‌నగర్, సంతోష్‌నగర్, ప్రేమ్‌నగర్ కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని ఆయా కాలనీవాసులు కోరినట్లు తెలిపారు. ఇందిరాగాంధీనగర్, ఛత్రీభాగ్ కాలనీవాసులు తమకు స్థిరనివాసం లేదని, తక్షణమే టిడ్కో గృహాలు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ వేణుగోపాల్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శశిలత, మేనేజర్ చిన్నరాముడు, ఇన్‌చార్జి సెక్రటరీ నాగరాజు, ఎంహెచ్‌వో విశ్వేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## కర్నూలు అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి: టీజీ భరత్


మాట్లాడుతున్న టీజీ భరత్

**2కర్నూలు,మేజర్‌న్యూస్‌ప్రతినిధి :**కర్నూలు నగర అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని కర్నూలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరంలోని శంకరాస్ డిగ్రీ కళాశాలలో కర్నూలు యువగళం పేరుతో యువతీ, యువకులతో ఆయన ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ ఎన్నికల సంవత్సరంలో యువత తీసుకునే నిర్ణయాలు ఎంతో కీలకమన్నారు. భవిష్యత్తు బాగుండాలంటే మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. తమ ప్రభుత్వం ఉనున సమయంలో తీసుకున్న ఎన్నో మంచి విధానాలు ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. అన్నా క్యాంటీన్ ఎత్తివేసిందని, చెత్తకు పన్ను వేసే విధానం కొత్తగా తీసుకవచ్చిందని, ఇష్టానుసారంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశారని మండిపడ్డారు. ఎలాంటి జీవనం ఆధారం చూపించకుండా గాంధీనగర్ సమీపంలోని చిన్నపార్కు వద్ద దుకాణాలు ఎత్తివేశారన్నారు. తాము అధికారంలో ఉంటే ప్రజలు నష్టపోయే నిర్ణయాలు తీసుకోబోమన్నారు. కర్నూలులో విద్యార్థులు చదువుకునేందుకు స్టడీ హాల్స్ నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇఛ్చరు. కర్నూలులో తనను గెలిపించాలని టీజీ భరత్ యువతను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ హరికిషన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుట్రపూరితంగానే ఫ్లెక్సీలు చించేశారు..

**నలుగురు ముద్దాయిలు అరెస్ట్..**
**ముద్దాయిలంతా కోట్ల వర్గీయులే ..**
**హద్దులు మీరితే చర్యలు తప్పవు ..**
**ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలి..**
**డోన్ డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి**




**డోన్ ,మేజర్ న్యూస్ :** డోన్ పట్టణంలో గత రెండు రోజుల క్రితం కలకలం రేపిన టిడిపి ఫ్లెక్సీల చించివేత కేసును పోలీసులు చేదించి నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేశారు.ఆమెకు సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో డోన్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, సిఐ ప్రవీణ్ కుమార్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగావారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా డోన్ టిడిపి ఇన్చార్జి ధర్మారం సుబ్బారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను చూసి ఓర్వలేకనే టిడిపిలోని కోట్ల వర్గీయులైన దేశాయి విష్ణు వర్ధన్ రెడ్డి తోపాటు రవికుమార్, ఎరుకలి పవన్, చింతమాను తిరుమల రంగస్వామిలు సర్జికల్ బ్లేడ్ ఉపయోగించి ఫ్లెక్సీలు చించి వేశారని అంతేకాకుండా ఆ నేరం వైసిపి వారిపై వెళ్తుందనే కుట్ర కూడా ఫ్లెక్సీ చించివేతకు కారణమని వారు తెలిపారు. ఎవరి ఎన్నికల ప్రచారం వాళ్లు చేసుకోవాలని సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలకు తావివ్వకుండా మసులుకోవాలని ఆయా రాజకీయ పార్టీలకు సూచించారు. అంతేకాకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే నిరాధారమైన పోస్టింగులు పెట్టినా,గొడవలకు దారి తీసే విధంగా ప్రవర్తించినా ఉపేక్షించేది లేదని శాంతి భద్రతలకు భంగం కల్గించేవారి పై కఠిన చర్యలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. ఎస్సై శరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డిపై యువనేత భూమా జగత్ విఖ్యాత్ ఫైర్

**– రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా మార్చారు**
**– చంద్రబాబు అరెస్టు అయితే ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు**


మాట్లాడుతున్న యువనేత భూమా విఖ్యాత్‌రెడ్డి, ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** దివంగత భూమా నాగిరెడ్డి తనయుడు యువనేత భూమా విఖ్యాత్‌రెడ్డి రాజకీయాల్లోకి అడుగు పెట్టి తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. భూమా అంటేనే ఒక ఫైర్ బ్రాండ్‌గా గుర్తింపు తెచ్చుకున్న భూమా నాగిరెడ్డి అడుగుజాడల్లో ఆయన కుమారుడు భూమా విఖ్యాత్‌రెడ్డి కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిపై ఒక్కసారిగా ఫైర్ అయ్యారు. సోమవారం నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి భూమా విఖ్యాత్‌రెడ్డి, నంద్యాల టీడీపీ ఇన్‌చార్జి ఎన్ఎండి ఫరూక్, తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి ఏవీ ఆర్ ప్రసాద్, మాజీ కౌన్సిర్లు శివశంకర్, కృపాకర్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వస్తే జగన్‌రెడ్డి వెంట ఎవరూ ఉండరని ఎమ్మెల్యేలతో పాటు అనేక మంది వైసీపీ నాయకులు టీడీపీలోకి క్యూ కడతారని మాజీ మంత్రి, నంద్యాల నియోజకవర్గం ఇన్‌చార్జి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. జగన్‌రెడ్డి భస్మాసురుడిలాంటి వాడని తననెత్తిపైన తానే చేయి పెట్టుకున్నాడని వ్యాఖ్యానించారు. ఐదేళ్లుగా యువతకు జగన్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టు అయితే యువత ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు చేశారన్నారు. ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి అనేక మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని అందుకే చంద్రబాబు నాయుడు అరెస్టు అయితే ఐటీ ఉద్యోగులు సైతం రోడ్డెక్కి నిరసన తెలిపారన్నారు. చంద్రబాబును సీఎం చేసేందుకు 18ఏళ్లు నిండిన నూతన యువత ఓటర్లుగా నమోదు చేసుకున్నారన్నారు. టీడీపీ యువనేత ఓట్ ఫర్ సీబీఎన్ నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జి భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్ ముఖ్యమంత్రి అయితే ఏటా 2.35లక్షలు ఉద్యోగాలు ఇస్తామన్నారని అధికారంలోకి వచ్చాక జాబ్ క్యాలెండర్‌ను మరిచారని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో విద్యార్థుల కోసం బెస్ట్ పథకాలు, విదేశీ విద్య, ఫీజు రీఎంబర్స్‌మెంట్ వంటి కార్యక్రమాలు చేపట్టి పేద మధ్య తరగతి విద్యార్థులు కార్పొరేట్ స్థాయిలో చదువుకొనే అవకాశాలు కల్పించామన్నారు. సీఎం జగన్ నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం వచ్చాక అన్ని పథకాలను ఎత్తివేసి అనేక మంది విద్యార్థులను విద్యకు దూరం చేస్తుందని అన్నారు. డిగ్రీ, పీజీలు చదివిన విద్యార్థులకు వాలంటీర్లుగాను, బ్రాందీ షాపుల్లో ఉద్యోగాలు కల్పించి ఇవే ఉద్యోగాలు అన్నట్లు జగన్‌రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా మార్చి యువతను గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలుగా తయారు చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో యువత ఆలోచించి ఓటు వేయాలని, అత్యధిక శాతం యువ ఓటర్లు ఓటరుగా నమోదు చేసుకున్నారని భూమా విఖ్యాత్‌రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ఓటు ఫర్ సీబీఎన్ కార్యక్రమాని ప్రారంభించారన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడు సీఎం కావాలని, ఏపీజే కలాం వంటి మైనారిటీ వ్యక్తిని రాష్ట్రపతిగా చేసిన ఘనత చంద్రబాబు నాయుడిదన్నారు. ఈసమావేశంలో గుర్రప్ప, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు రేంజ్ డీఐజీని కలిసిన నాయకులు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలో కర్నూలు రేంజ్ డీఐజీ సి.హెచ్.విజయరావును సోమవారం రాయలసీమ మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు అనంతరత్నం మాదిగ, గౌరవ అధ్యక్షుడు జేమ్స్ మాదిగ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీని శాలువతో సత్కరించారు. అనంతరం పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ మాదిగ దండోరా నాయకులు ఎద్దుల త్యాగరాజు, బొందిమడుగుల మీసాల మల్లికార్జున, బోరెల్లి వీరన్న, మోహన్, గంగాధర్ పాల్గొన్నారు.


కర్నూలు రేంజ్ డీఐజీని సన్మానిస్తున్న దశ్యం